ప్రకాశం జిల్లా తేది:13.08.2024

జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు ,

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఐఏయస్ గారు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం ( NCORD) జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ లాంటివి సాగు, రవాణా చేయకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో, వసతి గృహాల్లో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచాలని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని, గిద్దలూరు, వై.పాలెం తదితర మారుమూల ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్ ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ ప్రాంతంలో, ఏ మెడికల్ షాపులో ఎక్కువగా మత్తు సంబంధిత మెడిసన్ అమ్మకాలు జరుగుచున్నాయో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిఘా ఉంచాలని, అలాగే ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు సంబంధిత మెడిసన్ ను అమ్మరాదనీ, ఈ విషయాలపై సంబంధిత మెడికల్ షాపు వారికి అవగాహన కల్పించడంతో పాటు మెడిసన్ అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్స్ పక్కాగా నిర్వహించేలా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటు సారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. పోలీస్, విద్య, మెడికల్, రెవిన్యూ అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలుపై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో మైనింగ్ పనుల కొరకు ఇతర ప్రాంతాల నుండి కూలీలు జిల్లాకు వస్తుంటారని, సంబంధిత పరిశ్రమల యాజమాన్యం వారిని సమన్వయము చేసుకొని కూలీల పై నిఘా ఉండేలా మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గత నెల జులై మాసంలో 4 అక్రమ గంజాయి రవాణా కేసులను

నమోదు చేసి 19 మందిని అరెస్ట్ చేసి 43.4 కేజీల గంజాయి ని సీజ్ చేయడం జరిగిందని, అలాగే ఈ నెలలో 1 కేసును నమోదు చేసి 5మందిని అరెస్ట్ చేసి 5 కేజీల గంజాయి ని సీజ్ చేసినట్లు ఎస్పీ గారు తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ శ్రీ నాగేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ విశ్వేశ్వర రావు, డిటిసి శ్రీమతి సుశీల, ఒంగోలు ఆర్డిఓ శ్రీ సుబ్బా రెడ్డి, డిఎంహెచ్ఓ డా. సురేష్ కుమార్ , వ్యవసాయ శాఖ జెడి శ్రీ శ్రీనివాస్, మైనింగ్ శాఖ డిడి శ్రీ జగన్నాధ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీ లక్ష్మా నాయక్, డ్రగ్స్ కంట్రోల్ ఎడి శ్రీమతి జ్యోతి, వివిధ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



